


# మనం

## ఖమ్మం

### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం । 25 । అక్టోబర్ । 2023 । పేజీలు : 7


## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### టోర్నమెంట్ విజేతకు కప్ అందజేసిన రేగా కాంతారావు



**బూర్గంపహాడ్, అక్టోబరు 24 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ విజేత నిలిచిన వారికి బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి 10వేలు రెండో బహుమతి 5 వేలు నగదు తో పాటు బహుమతులు అందచేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర సర్కార్ పెద్దపీట వేస్తున్నదని అన్నారు. గెలుపు ఓటములను స్వీకరించారు అన్నారు. గెలిచినప్పుడు పొంగిపోకుండా ఓడినప్పుడు కింగిపోకుండా యువత ప్రతిదానిని స్వీకరించి తమ తమ రంగాలలో ఉన్నత శిఖరాలు అదురోహించాలని క్రీడలలో పాల్గొనడం వల్ల శరీరం దృఢంగా ఉంటుందని, శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంత గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.


## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజలు



**ఖమ్మం, అక్టోబర్ 24(మనం బ్యూరో):** ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోలీసు కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలోపోలీసు కమిషనర్ ఆయన సతీమణి హృదయ మేనాన్ కుటుంబ సమేతంగా ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని, విజయం చేకూర్చే విజయదశమి పర్వదినాని పురస్కారించుకొని జిల్లాలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, పోలీసుల గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (ఏఆర్ ) కుమారస్వామి, ఏసిపిలు గణేష్ , హరికృష్ణ, భస్వారెడ్డి, ప్రసన్న కుమార్, నర్సయ్య, ఖఐలు కామరాజు, శ్రీశైలం,సురేష్, సాంబశివరావు, సిఐలు స్వామి, సత్యనారాయణ, శ్రీధర్, చిట్టిబాబు, సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవిఎంల తరలింపు ఏర్పాట్లు

### పరిశీలించిన కలెక్టర్ విపి గౌతమ్, సిపి విష్ణు ఎస్ వారియిర్



**ఖమ్మం, అక్టోబర్ 24(మనం బ్యూరో):** రానున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్యా జిల్లాలోని ఐదు నియోజక వర్గాలకు కేటాయించిన ఈవియంల తరలింపుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలోని ఈవియం గోడౌన్ నుండి ఐదు నియోజక వర్గాల కొరకు ఏర్పాటు చేసిన పంపిణి కేంద్రాలకు ఈవియం, సియు, వివిపాట్ ల తరలింపు కొరకు పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 20న శుక్రవారంనాడు నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల సమక్షంలో ఆన్ లైన్ ద్వారా మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తిచేసుకోగా, మంగళవారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవియం గోడౌన్ తెరిచి ర్యాండమైజేషన్ ప్రకారం ఓటింగ్ యంత్రాలను సిద్దం చేసుకొని, నియోజకవర్గాల వారిగా ఖమ్మం నియోజక వర్గంలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్, పాలేరు నియోజకవర్గంలోని కిట్స్ కళాశాల, మధిర నియోజకవర్గంలోని మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వైరా నియోజకవర్గంలోని వైరా సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, సత్తుపల్లి నియోజక వర్గంలోని స్థానిక జ్యోతి నిలయం హైస్కూల్ లలో ఏర్పాటు చేసుకున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తరలించి భద్రపరచడం జరుగుతుందని, ఆ తరువాత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అబ్జర్వర్ పర్యవేక్షణలో రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు డిసిపి ప్రసాద్ రావు, జెడ్పి సిఇఓ వివి. అప్పారావు, డిటివో సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి టి. కిషన్ రావు, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం పట్టణ ఏసీపీ హరికృష్ణ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి తిరుమలరావు, బీజేపీ పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బాలగంగాధర తిలక్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. కృష్ణ, టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, బిఎస్ పి పార్టీ ప్రతినిధి ఉపేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తా

- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- కొత్తగూడెం నియోజవర్గ ప్రజానీకం నాకు దైవంతో సమానం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా భావోద్వేగం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 24 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు తనకు దైవంతో సమానమని తనను ఇంతటి వాడిని చేసిన వారి రుణం తీర్చుకోలేనిదని, ఊపిరి ఉన్నంత వరకూ వారికి సేవ చేస్తానని మాజీ మంత్రి కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం లక్ష్మి దేవిపల్లి మండలం చాతకొండ, హామాలి కాలనీ, డ్రైవర్స్ కాలనీ, చాతకొండ అంబేద్కర్ కాలనీ, సాటివారిగూడెం ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని మాట్లాడారు. ఇంటింటికీ తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కేటీఆర్ ప్రోత్సాహంతో గత ఐదు ఏళ్లలో 3 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. రోడ్లు డ్రైనేజి, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్, అంతర్గత రోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధి, పార్కుల నిర్మాణం జరిగిందని చెప్పారు. కరోనా సమయంలో 60 వేల కుటుంబలకు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి కష్ట కాలంలో పేద ప్రజలు పస్తులు లేకుండా కాపాడు కున్నామని పేర్కొన్నారు. తనను మరోసారి ఆదరిస్తే నియోజవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత ఎమ్మెల్యే వనమా తమ గ్రామానికి వస్తున్నారని తెలుసుకున్న స్థానిక ప్రజలు ఇంటి నుంచి బయటకు వచ్చి స్వాగతం పలికారు. మహిళలు కుంకుమ బొట్టు పెట్టి హారతులు ఇచ్చారు. తమ అభిమాన నాయకుడితో నృత్యాలు చేసారు.. వనమా సైతం వారితో అడుగులో అడుగు కలిపి వారిని ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, బత్తుల వీరయ్య స్థానిక ప్రజాప్రతినిధి సుందర్ తదితరులు పాల్గొన్నారు .ఎమ్మెల్యే వనమా సమక్షంలో వివిధ పార్టీల 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక ...కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరతున్నట్లు ఎమ్మెల్యే వనమా తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు వరుస లక్ష్మయ్య, కారం నరసింహారావు, వాసా శంకర్, వజ్జ రాణి, పున్నం రాధా, వజ్రా రామకృష్ణ, దాచి అశోక్ మరియు సాటివారిగూడెం కి చెందిన



50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఎంఎల్ఏ వనమా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మండల కమిటీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, డైరెక్టర్ శేషాద్రి వినోద్, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, బర్ల రత్నాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, రైతు సమన్వయ కమిటీ సభ్యులకు కృష్ణార్జునరావు, తుప్పురి ప్రసాద్ స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా మండలం లో పర్యటించిన బాణోత్ మదన్ లాల్

## ...తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ




**వైరా రూరల్, అక్టోబర్ 24(మనం న్యూస్):** వైరా మండలం ఖానాపురం గ్రామంలో సోమవారం రాత్రి జడ్పీ కో ఆప్షన్స్ సభ్యులు షేక్ లాల్ మహ్మద్ తో కలిసి వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల పెద్ద ఎత్తున మదన్ లాల్ కు స్వాగతం పలికారు. గ్రామంలో రెండు చోట్ల జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. మదన్ లాల్ కోలాటం అడినారు. ఈ సందర్భంగా ఆలయంలో మదన్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వైరా వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, మాదినేని ప్రసాద్,మొరంపుడి ప్రసాద్,దోంతేబోయన వెంకటేశ్వర్లు, కీలారి శ్రీనివాస్ రావు,మేదరమెట్ల రాము,గుజ్జర్లపుడి దేవరాజు,, ఏడుకొండలు,నాగేశ్వరరావు,వజినేపల్లి చక్రవర్తి,ముల దుర్గా ,సిగరపు నరేష్,మణీదిప్,ఏలురి నరసింహా రావు,మౌలాలీ,గొరెంట్ల చందు,నారపోగు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**రెబ్బవరం గ్రామంలో..**

వైరా మండలం రెబ్బవరం గ్రామంలో జరుగుతున్న బతుకమ్మ సంబరాల్లో సోమవారం వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు. మదన్ లాల్ కు పెద్ద ఎత్తున బీఆర్ యస్ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మదన్ లాల్ గ్రామంలో 3 చోట్ల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ విజేతలకు బహుమతులు మదన్ లాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సాదం రామారావు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు, వైరా వర్తక సంఘం అధ్యక్షులు ,కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,మాదినేని ప్రసాద్,మొరంపుడి ప్రసాద్, దోంతేబోయన వెంకటేశ్వర్లు, కీలారి శ్రీనివాస్ రావు,మేదరమెట్ల రాము,అకుల రాజు,మెండెం క్రిష్ణాం రాజు,యువజన విబగం నియోజకవర్గ అధ్యక్షుడు చల్లా సతీష్,మదర్,ధర్మపురి శ్రీనివాస్ రావు, రవంక్రిష్ణా,రాంవమూర్తి,గుజ్జర్లపుడి దేవరాజు,వేల్పుల శ్రీనివాస్ రావు, వజినేపల్లి చక్రవర్తి, ముల దుర్గా ,సిగరపు నరేష్,మణీదిప్,ఏలురి నరసింహారావు,గొరెంట్ల చందు,నారపోగు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# వైరా సీటు విజయబాయి దే....!

- పొత్తుల్లో పోతుందనడంలో నిజం లేదు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని విజయ బాయిని అఖండ గెలిపించాలి
- సిరిపురం లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వైరారూరల్, అక్టోబర్ 24(మనం న్యూస్):** పొత్తుల్లో వైరా సీటు పోతుందనడంలో నిజం లేదు...కొంతమంది కావాలనే అసత్యపు ప్రచారం చేస్తున్నారు. ఆ మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ తరుపున వైరా బరిలో ఉండే విజయ బాయికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. వైరా నియోజక వర్గంలోని సిరిపురం గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ను కాదని ప్రజలు రెండు సార్లు కేసీఆర్ కి అధికారం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశాడు. ఐదు లక్షల కోట్లు అప్పు చేసి అందులో లక్ష కోట్లు అప్పనంగా నొక్కేసాడు. ప్రజల బాగుకొరుకుంటున్నానని మభ్యపు మాటలు చెప్పి మోసం చేశాడు. మళ్ళీ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఆ మాటలు నమ్మే స్థితిలో తెలంగాణ ప్రజలు లేరు.కర్ణాటక లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగింది.తెలంగాణలో సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను కూడా హస్తం పార్టీ అధికారంలోకి రాగానే నెరవేర్చి చూపుతామని హామీ ఇస్తున్నా. రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల వారికి న్యాయం జరగాలి అంటే ఇందిరమ్మ రాజ్యం రావాలి. ఇందుకు మీ అందరూ ఓటు వేసి దీవించాలి.రాహుల్ గాంధీ బస్ యాత్రలో ఎప్పుడెప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలా అనే తపన ప్రజల్లో గమనించాం. వైరా రిజర్వాయర్ సమస్యకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక శాశ్వత పరిష్కారం చూపిస్తాం.డిసెంబర్ 9న ప్రజల అశీస్సులు దీవెనలతో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారంటూ తన ప్రసంగాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో భానోతు విజయ బాయి, బొర్రా రాజశేఖర్, మచ్చా వెంకటేశ్వరరావు, మట్టూరి నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రానికి జన సేన అవసరం

## ...పినపాక కో ఆర్డినేటర్ కొసనా అంకబాబు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 24 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి జనసేన పార్టీ అవసరమని ఆ పార్టీ పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొసనా అంకబాబు పేర్కొన్నారు. బూర్గంపహాడ్ మండలం లో జనసేన పార్టీ క్రియాశీలకసభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకూ బీమీ కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్‌కళ్యాణ్ నిజాయితీ నిబద్ధతను జనాలకు వివరిస్తూ ముందుకు సాగుతున్న వైనాన్ని ఆయన వివరించారు. రెండు మూడు రోజుల్లో మండల, బూత్ కమిటీలను ప్రకటించనున్నామని ఆయన తెలియజేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి మద్ధతు తెలపాలని కోరారు . ఈ కార్యక్రమంలో నవీన్,లక్ష్మణ్,శ్యామలత,హంపి, జయరాం లతో పాటు అనేకమంది జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బాణోత్ మదన్ లాల్ పూజలు



**వైరా టౌన్, అక్టోబర్ 24(మనం న్యూస్):**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ లో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నందు దేవీ నవరాత్రులలో భాగంగా సోమవారం రాత్రి వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ కు వల్లేపు రాము ,బత్తుల లింగరావు,బత్తుల వెంకటేష్,వేముల రవి ,బండరు శ్రీనివాస్,ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మదన్ లాల్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ మరియు అర్చకుడు, నిర్వాహకులు సాంప్రదాయ బద్దంగా మదన్ లాల్ కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మదన్ లాల్ మాట్లాడుతూ ప్రజలందరినీ సంతోషంగా ఉండేలా చూడాలమ్మ అని నా వంతు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు,డాక్టర్ కాపా మురళి క్రిష్ణా,బీఆర్ యస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు,,మద్దేల రవి,మాదినేని ప్రసాద్,మొరంపుడి ప్రసాద్,వనమా చిన్ని,దోంతేబోయన వెంకటేశ్వర్లు,ఏదునూరి శ్రీనివాస్ రావు,ముల దుర్గా,పణీతి నాగర్జున్,వజినేపల్లి చక్రవర్తి,దొంతేబోయన గోపి,బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి,ఏలురి నరసింహారావు,అప్పారావు, ముదిగొండ పుల్లయ్య,యంద్రతి గోపాలరావు,బుచ్చి రామారావు,రంగ సత్యనారాయణ,యంద్రతి ఉపేందర్,చింతలపూడి వెంకటేశ్వరరావు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోంపల్లి గ్రామం లో రాత్రి వేళల్లో ఇసుక రవాణా

## ...జేసీబి లతో లారీల్లో లోడింగ్

**బూర్గంపహడ్, అక్టోబర్ 24 (మనం న్యూస్):**

బూర్గంపహడ్ మండల పరిధిలోని సొంపల్లి గ్రామ పంచాయతీ లో గల కిన్నెరసాని నది లో పెద్ద యంత్రాలతో పదుల సంఖ్యలో లారిలకు లోడింగ్ చేస్తు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ప్రతి రోజూ రాత్రి నుండి తెల్లవారు జాము వరకు లోడింగ్ జరుగుతున్నది. గ్రామం లో ప్రజా ప్రతినిధులు బడా రాజకీయ నాయకుల అండదండలు లేకుండానే జరుగుతున్నదా? అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారి పై సంబంధిత అధికారులు పోలీస్ యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఒకే కోవలో బిజెపి , బిఆర్ఎస్ : తెలంగాణ జన సమితి

**ఖమ్మం, అక్టోబర్ 24(మనం న్యూస్):**

తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం పిలుపు మేరకు జిల్లా కన్వీనర్ వి.బాబు అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు పాల్గొని మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ ఈ రెండు పార్టీలు ఒకే తోవకు చెందినవని జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి తగిన బుద్ధి ప్రజలే చెప్తారని అన్నారు. తెలంగాణ సమాజం భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని ఉద్యమకారులతో ప్రజా సంఘాలతో కలిసొచ్చే శక్తులను కలుపుకొని తెలంగాణ జన సమితి ( టీజేఎస్ ) అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ ఉద్యమిస్తుందని అన్నారు. ఓటును ఆయుధంగా ఉపయోగించుకుని ప్రజలు బిజెపి , బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను తరిమికొట్టాలని సూచించారు . తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి సమాజాన్ని మేలుకొలుపుతుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్కే సర్దార్ , జంగాపల్లి రవి , లోడంగి సత్యనారాయణ , బి.ప్రసాద్ , కే.డేవిడ్ , ఎన్. బాబు తదితరులు పాల్గొన్నారు .

# మధిర లో లారీ డ్రైవర్ల అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

## – ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ యూనియన్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి – సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు

**మధిర, అక్టోబర్ 24(మనం న్యూస్):**ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ లారీ డ్రైవర్లగా పనిచేస్తున్న డ్రైవర్ల కుటుంబాలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సంక్షేమ బోర్డును అమలు చేయాలని కోరుతూ ప్రజలకు నిరంతరం వస్తువులను రవాణా చేస్తున్న కార్మికులకు పాలకవర్గాలు ఎటువంటి ప్రయోజనాలు ఇవ్వకుండా వాళ్లను నిర్లక్ష్యం చేస్తుందని మధిర లోమధిర మార్కెట్ యార్డులో జరిగిన సమావేశంలోసిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు నిత్యవసర వస్తువులు సప్లై చేస్తున్న లారీ డ్రైవర్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ ఘోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేట్ ట్రాన్స్పోర్ట్ లో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కుటుంబాలకు 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించాలని, వారి పిల్లలకు విద్యా వైద్యం ప్రభుత్వం అందించాలని, జాతీయ రోడ్డు ట్రాన్స్పోర్ట్ బిల్లు కార్మికుల ప్రయోజనాలు కాకుండా యాజమాన్యాలకు ప్రయోజనంగా ఉన్నాయని యూనియన్ పెట్టుకుంటే 15 రోజుల్లో రిజిస్ట్రేషన్లు చేయాలని, యూనియన్ రిజిస్ట్రేషన్ ఫీజు కూడా ప్రభుత్వం తగ్గించాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ కార్మికుల ప్రయోజనాన్ని ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని మండిపడ్డారు. అనంతరం ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ లారీ డ్రైవర్లగా ఎన్నిక జరిగింది . ఈ ఎన్నికలోమధిర ప్రధాన కార్యదర్శిగా వాడపల్లి నాగరాజు అధ్యక్షుడిగా రామాల జయరాజు ఎన్నిక



ఉపాధ్యక్షులుగా లక్క మాల వెంకటేశ్వరరావు, బట్ట కృష్ణ, షేక్ సయ్యద్ పాషా సహాయ కార్యదర్శిగా మీనుగు కృష్ణ, దండపాటి విష్ణు, చిర్రా భూపతి, కోశాధికారిగా ముప్వా రామ కోటేశ్వరరావు, సీఐటీయూ మధిర మండల కన్వీనర్ మధు తదితరులు లారీ కార్మికులు పాల్గొన్నారు.

## అంకె కీర్తి మృతదేహానికి నివాళులు అర్పించిన ఆత్కూరు సర్పంచ్ అబ్బూరి సంధ్యా



**మధిర అక్టోబర్ 24(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని ఆత్కూరు గ్రామ పంచాయతీ నందు అంగన్వాడీ టీచర్ గా పని చేస్తున్న అంకె జాలమ్మ కోడలు అంకె కీర్తి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా ఆత్కూరు గ్రామ సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కంభంపాటి చిట్టి బాబు , గ్రామ పెద్దలు యూత్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటి ప్రచారం లో మధిర నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు




**మధిర, అక్టోబర్ 24(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి నేరుగా ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించిన బీ ఆర్ఎస్ పార్టీ మధిర నియోజక వర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు .ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## నిరుపేదల జీవితాల్లో వెలుగు నిస్తున్న డా.లక్ష్మి నరసమ్మ దయార్ద్రహృదయం

### ...దసరా రోజు నూతన వస్త్రాల బహుకరణ

**మధిర, అక్టోబర్ 24(మనం న్యూస్):**మధిర పట్టణంలో గత 40 సంవత్సరాలనుండి భార్గవి నర్సింగ్ హెూమ్ నిర్వహకులు డా ఎం లక్ష్మి నర్సమ్మ ప్రజా సేవలో పునీత మవుతు అనేక సామాజిక సేవాకార్యక్రమంలో పాలు పంచు కుంటూ మంగళ వారం వారి కుమార్తె నాగ శిరీష (యు ఎస్.ఏ )కుమారుడు దంత వైద్య నిపుణులు డా ఎం వెంకట్ గణేష్ భార్గవ్ మరియు లక్ష్మి నర్సమ్మ తల్లి తండ్రులు పేరు మీద స్థానిక అజాద్ రోడ్డు లో ప్రముఖ సామజిక సేవా కార్యకర్త (మధిర ఆశ మిత్ర )లంకా కొండ య్య ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ బాధితుల పునరావాస సహాయసేవా కేంద్రం ద్వారా ప్రతి నెల దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధ పడుతున్న నిరుపేద మహిళలకు వితంతువులకు మరియు వృద్దులకు వికలాంగులకు రిక్షా కార్మికులకు నూతన వస్త్రాలు కొండయ్య గృహ ప్రాంగణంలో డా. ఎంవీజీ భార్గవ్ లంకా కొండయ్య సంధ్య దంపతులచేతులు మీదుగా పంపిణి చేసినారు.ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు కరుణ, వెంకీ, గోపి, పండు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మధిర, అక్టోబర్ 24(మనం న్యూస్):**మధిర మండలం దెందుకూరు గ్రామంలో పగిడిపల్లి వెంకటేశ్వర్లు ఇటీవలే అకాల మరణం పొందగా సోమ వారం దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించార రు.అనంతరం అదే గ్రామంలో దోర్నాల బాబు ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణిమల్లు నందిని తో కలిసి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



సూరంశెట్టి కిషోర్, గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి, దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్, చెరుకూరి నాగార్జున, హనుమంత్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలను పట్టించుకోకపోతే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తాం

**తిరుమలాయపాలెం అక్టోబర్ 24( మనం న్యూస్):**రుమలాయపాలెం మండల కేంద్రం రూల్ తెలంగాణ మూమెంట్ లో భాగముగా పాలేరు సమన్వయ కమిటీ సమావేశం పాలేరు నియోజక వర్గ సమన్వయ కమిటీ కోర్డినేటర్ భూక్యా చంద్రు నాయక్ ఇస్లావత్ ఎంటెక్ రవి మరియు దారావత్ నరేష్ నాయక్ ఆధ్వర్యం లో తిరుమలాయపాలెం లో సమన్వయ కమిటీ సమావేశం ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భముగా తెలంగాణ లో సేవాలల్ మహారాజ్ కలలు కన్న గోర్ వట్ కోసం జాతి తరుపున లంబాడీ బిడ్డను పాలేరు లో నిలపడమే లక్ష్యము గా సమన్వయ కమిటీ పని చేస్తుంది అని వచ్చే ఆదివారం రోజున నియోజక వర్గ అభ్యర్థి ను ప్రకటించడం జరుగుతుంది అని తెలియచేయడం జరిగింది.అలాగే జాతి కోసం కొన్ని లక్ష్యాలు ఉన్నాయి అని తెలియచేయడం జరిగింది. గ్వార్ బొలి ని రాష్ట్ర భాష గా గుర్తింపు కోసం మరియు రాజ్యాంగం లో 8 వ షెడ్యూల్ లో చేర్పించడానికి పాటు పడడం సేవాలాల్ మహరాజ్,శీతల,తీజ్ లాంటి గోర్ ధర్మానికి చెందిన పండగల ను రాష్ట్ర జాబితా లో చేర్పించి వాటిని సెలవు దీనాలుగా పరిగణించాలి గోర్ ధర్మ వ్యాప్తి అందులో భాగంగా ప్రతి తండా లో గ్వార్ ధామ్ ల



ప్రతిష్టాపన(సేవాలాల్ మహరాజ్,హతిరం మహరాజ్,సాతి యాడి ప్రతి తండా పంచాయతీ కి రెవిన్యూ పంచాయతీ గా గుర్తించలి,వాటిలో కమ్యూనిటీ హాల్ లను స్థాపించాలి కర్ణాటక తరహా లో తండా డెవలప్మెంట్ బోర్డ్ స్థాపన కు కృషి చెయడం చెల్లప్ప కమిషన్ సూచన మేరకు మైదాన ప్రాంత %ఖణూ% ల ఏర్పాటుకు కృషి చేయడం టీఏసి ట్రైబల్ అడ్వైజర్ ట్రైబల్ కౌన్సిల్ ను పూర్తి స్థాయి లో పని చేసే విదంగా చొరవ తీసుకోవడంప్రతి జిల్లా కేంద్రం లో గిరిజన భవన్ స్థాపించి గిరిజన స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి ప్రతి నియోజక వర్గం లో గిరిజన భవన్ స్థాపించాలి ప్రత్యేక ఎస్టి కమిషన్ స్థాపించాలి.

## ఎమ్మెల్యే కందాళ వాహన – ఆయుధ పూజలు



**కూసుమంచి , అక్టోబర్ 24 ( మనం న్యూస్ ) :** విజయదశమి సందర్భంగా పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందర్ రెడ్డి ఖమ్మం తన ఎన్నికల క్యాంపు ర్యాలయంలో కుటుంబ సభ్యులు ,అభిమానులు కార్యకర్తలతో, ప్రత్యేక వాహన ,ఆయుధ పూజ నిర్వహించారు, జై కందాళ.. జయహెూ కందాళ.. అవిఘ్నమస్తు,విజయోస్తు అని దీవించిన వేద పండితులు. కదులుతున్నాయి కందాళ రథచక్రాలు అంటూ కార్యకర్తలు నినదించారు, వస్తున్నాయి ఉపేంద్రుని విజయ రథాలు అంటూ విజయదశమి పండుగ సందర్భంగా జేజేలు పలికారు, పరిగెత్తుతున్నాయి పాలేరు ప్రగతి రథాలు జోరుగా నినాదాలు చేశారు,విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ కుటుంబ సభ్యులతో కలసి మారెమ్మ తల్లి దేవాలయం నందు ,ఖమ్మం సాయి గణేష్ నగర్ నివాసంలో వాహన,ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు.

## కూసుమంచి పోలీస్ స్టేషన్లో ఘనంగా ఆయుధ పూజ



**కూసుమంచి ,అక్టోబర్ 24 ( మనం న్యూస్ ) :** కూసుమంచి పోలీసు స్టేషన్ నందు విజయదశమి పర్వదినం సందర్భంగా సిఐ కంది జితేందర్ రెడ్డి,ఎస్ఐ రమేష్ కుమార్,కలిసి ఆయుధ పూజను చెపట్టారు.ఈ ఆయుధ పూజను పూజారి దేవులపల్లి శేషగిరిశర్మ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది ,శ్రీనివాస్, శంకర్, రాంబాబు , వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు .

## సీఎం కేసీఆర్ సభా స్థలం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందాళ



**కూసుమంచి ,అక్టోబర్ 24 ( మనం న్యూస్ ) :** ఈనెల 27న పాలేరు నియోజకవర్గంలో జీలచెరువు గ్రామంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని బహిరంగ సభ ఏర్పాట్లను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. జీళ్ళచెర్వు గ్రామ సమీపం లోని సభ స్థలాని,పార్కింగ్ స్థలాని,ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ శేఖర్ ,ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా, పార్టీ నాయకులు రామ సహాయం బాలకృష్ణారెడ్డి , మల్లిడి వెంకటేశ్వరరావు ,చాట్లరుశురాం, కాసాని సైదులు, ఓ శ్రీనివాసరెడ్డి, బెల్లం వేణు, తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు గ్యారంటీ కార్డు,రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్

– బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య

– ఎడవల్లి గెలుపు కోసం కొత్తగూడెంలో విస్తృతంగా పర్యటిస్తున్న కాంగ్రెస్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 24 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం దన్బాద్ లో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య, అధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒడయ్య,శంకరయ్య సమక్షంలో గడప గడపకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దన్బాద్, తండా,లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి ఇంటి ఇంటికి వెళుతూ కాంగ్రెస్ పార్టీ యొక్క అరు గ్యారంటీ కార్డులను ప్రజలకు తెలియజేస్తూ, వారు చెప్పే సమస్యలు వింటు వారికి మనోధైర్యం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కష్టాలు తీరుతాయని ఎవరు కూడా బాధ పడవద్దని, ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అనుసరిస్తుందని హామీనిస్తూ ప్రచారం నిర్వహించారు. గృహలక్ష్మి ప్రతి కుటుంబానికి 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుంది, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షలు అందిస్తుందని, చేయూత 4 వేల రూపాయలు నెలసరి ఫించిన్,10 లక్షలు రాజీవ్ ఆరోగ్య భీమా, రైతుభరోసా ప్రతి ఏటా రైతులకు,కౌలు రైతులకు 15 వేల రూపాయలు మరియు వ్యవసాయ కూలీలకు 12 రూపాయలు, వరి పంటకు 500రూ బోనస్, మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2 వేల 500రూ వారి ఖాతాల్లో జమ అవుతుందని, 500కే గ్యాస్ సిలిండర్,ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే మా జీవితాలు మారతాయని వారి గోడు చెప్పుకున్నారు, రేవంత్ రెడ్డి నాయకత్వం బలపరుస్తూ గ్యారంటీ కార్డు కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి చేరవేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే వరకు అలుపెరుగని కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ముఖ్యమని, రెండే రెండు నెలల్లో సోనియమ్మ నాయకత్వంలో కేంద్రంలో,రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం తథ్యమనీ బి బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, దన్బాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒడయ్య,శంకర్,సూరి, నారాయణ , శ్యామ్,కుమార్, ఇస్మాయిల్, గౌస్,నరేష్,సల్మాన్, దానియల్, రెహమాన్, డేవిడ్,శ్రీను,పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఫైజుద్దీన్,కలిపాక సత్యనారాయణ,లక్ష్మణ్,చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్,యూత్ నాయకులు గుణ, పవన్, మొద్దు శీను, రాజేష్, కుమార స్వామి,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి వేల...

సాయంత్రం సమయంలో ప్రజా ప్రతినిధులతో పాదయాత్ర చేసిన రేగా.



**కరకగూడెం అక్టోబర్ 24 (మనం న్యూస్):** విజయదశమి రోజు సాయంత్రం సమయంలో అనంతారం గ్రామంలో విజయ బాట పట్టిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అనంతారం గ్రామంలో సోమవారం పార్టీలో చేరకల సందర్భంగా తోలత బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి,ముక్కుడు పోచమ్మ తల్లి ఆలయం లో పూజలు నిర్వహించి కాలినడకన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఆయన ఒక సాధారణ వ్యక్తిలగా రోడ్డుపై నడవటని చూసి ప్రజలు ఆశ్చర్యం చూశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య.సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు పాయం.నరసింహారావు, సర్పంచ్ లు ఇర్ప.విజయ్ కుమార్, కొమరం.విశ్వనాథం, బత్తిని.నరసింహారావు, నాయకులు రేగా సత్యనారాయణ,కొమ్ము. సత్యనారాయణ ,ప్రసాద్,అత్తె.నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పాయం.రాజబాబు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నిట్టా.ఏడుకొండలు, నిట్టా. ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సీఐ బి, రాజగోపాల్

**క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి**
**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పిటిసి ఇర్ప శాంత**



**చర్ల,అక్టోబర్ 24: (మనం న్యూస్):** దసరా పండుగను పురస్కరించుకొని చర్ల మండలంలోని గడిం కోట క్రీడా మైదానంలో అంతర్రాష్ట్ర మెగా క్రికెట్ టోర్నమెంట్ 100 బాల్స్ క్రికెట్ లీగ్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చర్ల సిఐ బి, రాజగోపాల్ హాజరై రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం సిఐ రాజగోపాల్ బ్యాటింగ్ చేయగా ఎస్సై ఆర్ నర్సిరెడ్డి బౌలింగ్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం పోలీస్ వర్సెస్ ప్రెస్ క్లబ్ మిత్రులు 50 బాల్స్ మ్యాచును ఆడారు. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పోలీస్ జట్టు నిర్ణీత 50 బాల్స్ కు 83 పరుగులు చేయగా. 84 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన ప్రెస్ క్లబ్ వారు 50 బాల్స్ ఆడి 8 వికెట్ల నష్టానికి 42 పరుగులు చేసి పోలీస్ జట్టుపై పరాజయం పొందారు. ఆటలో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించిన సిఐ బి,రాజగోపాల్, ఎస్ ఐ ఆర్, నర్సిరెడ్డి లను పలువురు క్రీడాకారులు గ్రామస్తులు అభినందించారు. టోర్నమెంట్ లో ఆంధ్ర, చత్తీఘడ్, తెలంగాణ మొత్తం 32 జట్లు తలపడనున్నాయని నిర్వాహకులు తెలిపారు. సిఐ బి, రాజగోపాల్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి,క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. గెలిచినవారు ఓడిన వారిని.. హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని, అదే విధంగా నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని సూచించారు. అంతేకాకుండా క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారని. ప్రెస్ క్లబ్ మిత్రులు టోర్నమెంట్ ను నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా చర్ల పోలీసు వారి నుండి సహకరిస్తామని. ఇటువంటి క్రీడలు ఎప్పుడూ నిర్వహించిన తాను ప్రోత్సహిస్తానని తెలియజేశారు.

## గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు

**భద్రాచలం, అక్టోబర్ 24 (మనం న్యూస్ ):** భద్రాచల పట్టణ పుర ప్రముఖులకు, ప్రజలకు భద్రాచలం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించు కొని 26 తేదీ గురువారం రోజున ఉదయం 9 గంటలకు బ్లడ్ డొనేషన్ క్యాంపును భద్రాచలం పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. కావున భద్రాచలం యువత పెద్ద ఎత్తున బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొని, రక్తదానం చేసి దేశభక్తిని చాటుకోవాలని భద్రాచలం పోలీసులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు మృతి



**ఖమ్మం రూరల్ , అక్టోబర్ 24( మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం పడమటి తండా పంచాయతీలోని జాన్ బాద్ తండా గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు ఇస్లావత్ తొలిషా (92) అనారోగ్యంతో మంగళవారం ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎత్తిన జెండా విడవకుండా (భారత కమ్యూనిస్టు) పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రజా సమస్యలపై పార్టీ ఇచ్చిన పిలుపులో ముందుండి అనేక పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. ఆయన మృతి పార్టీ, కుటుంబానికి తీరని లోటని తప్పకుండా ఆ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతుడికి 4గురు కుమారులు ఉండగా.. వారిలో ఇస్లావత్ రాములు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ పడమటి తండా శాఖ కార్యదర్శి మలోత్ శంకర్, నాయకులు సోములు ,రాజు ,కృష్ణ ,రాఖీ తదితరులు పాల్గొన్నారు.


## పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా కొత్తగూడెంలో సైకిల్ ర్యాలి

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 24 (మనంప్రతినిధి) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా నేడు ఉదయం 6 గంటలకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలిపారు.లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ నుండి ఈ ర్యాలీ ప్రారంభమయ్యి ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద యు టర్న్ తీసుకుని రైల్వే స్టేషన్,బస్టాండ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి విద్యానగర్ కాలనీ బైపాస్ వద్ద యు టర్న్ తీసుకుని తిరిగి పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి సింగరేణి హెడ్ ఆఫీస్, గోధుమ వాగు బ్రిడ్జి మీదుగా రామవరం,2టౌన్ పోలీస్ స్టేషన్ నుండి రుద్రంపూర్ పార్క్ వరకు సాగుతుందని అధికారులు తెలిపారు.




# ఘనంగా శ్రీరామ లీలా మహోత్సవం

**భద్రాద్రిలో ముగిసిన శరన్నవ రాత్రోత్సవాలు**



**భద్రాచలం, అక్టోబర్ 24 ( మనం న్యూస్):** భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 15 నుండి ప్రారంభం అయిన శరన్నవ రాత్రి మహోత్సవాలు మంగళవారం తో ముగిసాయి. ఈ పది రోజులు లక్ష్మీ తాయారు అమ్మవారు రోజుకు ఒక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా, మంగళవారం శ్రీ నిజరూప లక్ష్మీ అలంకారంలో దర్శనం ఇచ్చారు. మంగళవారం ఉదయం శ్రీ స్వామి వారికి పట్టాభిషేకం నిర్వహించారు. సాయంత్రం దసరా మండపం వద్ద విజయోత్సవం, శమీ పూజ, ఆయుధ పూజ శ్రీరామ లీల మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు.

# పాయం ప్రధాన అనుచరుడు బిఆర్ఎస్ పార్టీ చేరిక

**– అనంతారం ఉపసర్పంచ్, ముత్తారం గ్రామంలోని 40 కుటుంబాలు బిఅర్ఎస్ పార్టీలో చేరిక..**
**– పార్టీ నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంట ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు..**

**కరకగూడెం అక్టోబర్ 24 (మనం న్యూస్):** మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రధాన అనుచరుడు అనంతరం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అత్తె. సత్యనారాయణ ఆయనతోపాటు ముత్తారం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు సోమవారం ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పినపాక ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చెందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ కి చెందిన 40 కుటుంబాలు బిఅర్ఎస్ పార్టీలో చెరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విడి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం అభినందనియమని,బిఅర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి యొక్క కార్యకర్త సైనికుని లాగా పని చేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రాష్టని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ కె దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల.సోమయ్య,సర్పచ్ ల సంఘం మడల అధ్యక్షులు పాయం.నర్సింహారావు, సర్పంచ్ లు బత్తిని. నరసింహారావు, ఇర్ప.విజయ్ కుమార్,కొమరం.విశ్వనాధం, నాయకులు రేగా సత్యనారాయణ, బుక్యా.అర్జున్, పాయం.రాజబాబు, నిట్టా.ఏడుకొండలు, ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

**క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి జడ్పిటిసి ఇర్పా శాంత..**

యువతకు చదువుతోపాటు క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయని, అందునా ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ క్రీడా పట్ల యువతకు ఆసక్తి మక్కువ ఎక్కువని. భారతదేశంలోని నలుమూలల యువత క్రికెట్ పట్ల ఆసక్తి చూపుతారని, క్రీడ పరంగా క్రికెట్ వలన యువతకు మంచి ఆరోగ్యం కూడా లభిస్తుందని అన్నారు. యువత క్రీడల వల్ల చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని,యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉన్నతమైన చదువులు చదువుకోవాలని తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మడకం పద్మజ, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, కొసరాజు రాజా, తడికల లాలయ్య, సుందరి సురేష్, కారంపూడి సాల్మన్, తేగడ ఉపసర్పంచ్ శివ,బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్, చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోటమల్ల రమణమూర్తి, గడ్డం మణికుమార్, గౌరవ అధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ,క్రీడాకారులు, క్రీడాభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు..



**కరకగూడెం అక్టోబర్ 24: (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ సంబరాలు మండలంలో ఘనంగా జరిగాయి. ఆచార సంప్రదాయాల ప్రకారం ఆడి పాడి బతుకమ్మను నిమజ్జనానికి ఆడపడుచులందరూ ఉపవాసంతో బతుకమ్మ పేర్చి గద్దెకు తీసుకొచ్చారు. ఈసారి వర్షాలు సమృద్ధిగా పడడంతో బతుకమ్మను నిమజ్జనం చేసే చెరువులు, కుంటల్లో పుష్కలంగా నీళ్లు ఉండడంతో సద్దుల బతుకమ్మ సంబరాలు జరిగే ప్రతి చోటఅధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మకు మహిళలు పూజలు చేశారు. బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, తొమ్మిది రోజులు, నైవేద్యాలు, తొమ్మిది రూపాల్లో అమ్మవారిని మహిళలు పూజించగా, చివరి రోజైన సద్దుల బతుకమ్మతో ఈ సంబురాలు ముగిశాయి. పోయిరా బతుకమ్మ ఉయ్యాలో మళ్లీ రా బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడబిడ్డలు సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని ఆ గౌరమ్మ తల్లికి ఘనంగా వీడ్కోలు పలికారు. నైవేద్యాలు తయారు చేసి గౌరమ్మకు వైవేద్యాన్ని సమర్పించారు. చివరి రోజైన సద్దుల బతుకమ్మను నిమజ్జనం చేయడంతో వేడుకలు ముగిశాయి. చిన్నపిల్లలు బతుకమ్మ పాటలు నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు.

# దసరా ఉత్సవ కమిటీ తీరును ఖండించిన సిపిఐ కౌన్సిలర్ కుమ్మరి రవి.



**ఇల్లందు అక్టోబర్ 24 (మనం న్యూస్ ):** ఇల్లందు లో సోమవారం సిపిఐ పార్టీ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవి మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఇల్లందు సింగరేణి జికె స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన దసరా ఉత్సవ కార్యక్రమంలో దసరా ఉత్సవాల నిర్వహణ పూర్తిగా విఫలమైందని 23వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్ ఆరోపించారు., ఉత్సవాల ప్రాంగణం దగ్గరకు వచ్చిన కౌన్సిలర్లను ఉత్సవ కమిటీ నిర్వాహకులుఅవమానించారన్నారు, ఆహ్వానాన్ని సైతం అనామకునుతో పంపించి కౌన్సిలర్ పదవికి కళంకం వచ్చే విధంగా వ్యవహరించాలని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీలో వర్గ విభేదాలు ఉంటే పార్టీ చూసుకోవాలి కాని ప్రజలకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఇలాంటి చర్యలకు పాల్పడడం సరికాదని నిందించారు. ఇదంతా ఎమ్మెల్యే చూస్తుండగానే జరగడం విచారించదగ్గ విషయం ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా దసరా ఉత్సవాల కమిటీ తీరుని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీకగా జాతీయ జెండా ఆవిష్కరణ

## ...గార్లలో ఘనంగా దసరా ఉత్సవాలు

**గార్ల అక్టోబర్ 24 (మనం న్యూస్):** విజయదశమిని పురస్కరించుకొని సోమవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక మసీదు సెంటర్ లో గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నైజాం నవాబుల కాలంలో దసరా పండుగ రోజు నైజాం నవాబు నీలిరంగు జెండాలో నెలవంక గల జెండా ఎగురవేసేవారని నైజాం నవాబుల కాలం అంతరించిన నాటి నుంచి ప్రతి ఏటా దసరా పండుగ పర్వదినం రోజు గార్ల మసీదు సెంటర్ లో జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా విజయదశమి రోజు జాతీయ జెండాను ఆవిష్కరించడం గార్లలో 70 ఏళ్లుగా కొనసాగుతుంది. 1952లో గార్ల టౌన్ మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా మాటేటి కిషన్ రావు ఎన్నికయ్యారు నాడు దసరా పండుగ రోజు కాంగ్రెస్ పార్టీ చైర్మన్ మసీదు సెంటర్ లో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తుండగా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీల నాయకుల మధ్య ఘర్షణలు జరగటంతో ఈ విషయమై హైకోర్టుకు వెళ్ళగా హైకోర్టు దేశభక్తికి చిన్నంగా మతసామరస్యానికి ప్రతీకగా జాతీయ జెండా ఎగురవేయాలని తీర్పు ఇవ్వడంతో నాటి గార్ల మున్సిపాలిటీ చైర్మన్ మాటేటి కిషన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాటి నుంచి ఇదే ఆనవాయితీ కొనసాగిస్తుండటంతో గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ ఆధ్వర్యంలో మేల తాళాలతో జాతీయ జెండాతో పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి మసీదు సెంటర్ కు చేరుకొని మసీదు ఎదురుగా ఉన్న గద్దపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శనం చేసుకొని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన జమ్మి పూజ కార్యక్రమంలో పాల్గొని పాలపిట్ట దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపతులతో పాటు ఉప సర్పంచ్ కందునూరి ఉమా మహేశ్వరరావు, ఈఒ కుమారస్వామి, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, మాజీ ఏఎంసి చైర్మన్ భుక్య నాగేశ్వరరావు, మాజీ ఈఒ బూడిద అరుణ్ గౌడ్,గిన్నారపు మురళి గార్ల పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# దిండిగల రాజేందర్ కుట్రపూరితంగా అవమానించాడు

## మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు




**ఇల్లందు అక్టోబర్ 24 (మనం న్యూస్) :** ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇల్లందు జెకె ఏరియా సింగరేణి గ్రౌండ్ లో సోమవారం దసరా మహోత్సవ కార్యక్రమాలను మున్సిపాలిటీ కాకుండా దసరా పండుగ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు ఆ కార్యక్రమాలకు హాజరైనాను స్టేజి పైకి చేరిన నేను తప్పనిసరి పరిస్థితులలో మైక్ లో మాట్లాడుతూ ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ ఒక్కసారిగా నాపై విరుచుకుపడ్డంత ఇదిగా కోపోద్రికుడై నా మీదికి వచ్చారు పక్కనే ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ ఉన్న కనీస మర్యాద అనేది లేకుండా విచక్షణను కోల్పోయి అవమానకరంగా కఠిన పదాలతో దూషిస్తూ నన్ను అవమానపరిచాడు ఒక రకం చెప్పాలంటే రాజకీయంగా నన్ను టార్గెట్ చేసి స్టేజిపై నన్ను అవమానించారు. అధికారిగా ఉన్న ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ నన్ను వారించారు తప్ప వారిని ఎవరిని ఆగమని కూడా చెప్పలేదు అని వాపోయారు. మరికొందరు టీఆర్ఎస్ పార్టీలో తిరిగేవాళ్లు నన్ను రౌండప్ చేయండి అని వాళ్ళని వాళ్ళు ఆదర్శ ఆదేశాలు ఇచ్చుకోవడం జరిగింది ఏది ఏమైనప్పటికీ రాజకీయంగా ఎదుగుతున్న నన్ను నా ఎదుగుదలను చూసి ఓర్వలేక నాపై బురద చల్లుతూ నన్ను అవమానాలు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సొంత పార్టీలో ఇలాంటి గ్రూపు తగాదాలు జరగడం ఎంతవరకు కరెక్ట్ అని వారు శోభకు గురయ్యారు ఒకరిపై ఒకరు దూషించుకోవడం ఒకరి గురించి మరొకరు మీ జాతకం బయట పెడతానని చెప్పుకోవడం జరుగుతుంది రెండు పిల్లులు కొట్లాడితే కోతి లాభపడిన చందంగా ఇల్లందు బి ఆర్ ఎస్ పార్టీ లో వ్యవహారం ఓ కొలికి రాకుండా రావణ రాష్ట్రం రగులుతూనే ఉంది అన్న చందంగా టీఆర్ఎస్ పార్టీలో రావణ కాష్టం లా రగులుతూనే ఉంది గత కొంతకాలంగా ఎంపీ స్థాయి ఎంపీలు ఎం ఎల్ సి మంత్రులు ఇలా అనేక హోదా కలిగిన వారి ఆధ్వర్యంలో బుజ్జగింపులు జరిగిన ఫలితం శూన్యంగానే ఉంది ఏది ఏమైనప్పటికీ టీఆర్ఎస్ పార్టీలో వర్గ పోరు తీవ్రస్థాయిలో కొనసాగుతుంది అనడానికి నిదర్శంగా సోమవారం దసరా మహోత్సవ స్టేజీపై జరిగిన గొడవ సాక్ష సాక్షి భూతంగా నిలిచింది. దమ్మలపాటి వెంకటేశ్వరరావు దమ్ముంటే సాక్షాదారాలతో నిరూపించండి నేను సిద్ధంగా ఉన్నాను లేదా మీకు సంబంధించిన ఆధారాలు నేను చూపిస్తాను అని చెప్పి సవాలు విసిరాడు గా నాకు క్షమాపణ చెప్పాల్సిందే లేదంటే ఎంత దూరం వరకు అయినా పోరాడతానని ఆవేదన వ్యక్తం చేశాడు ఈ విలేకరుల సమావేశంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ ద్వారా రవి, రెండవ వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఆజాం, ఐదో వార్డ్ కౌన్సిలర్ ఎలమందుల వీణ, 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, 22వ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్, 23 వ వార్డు కౌన్సిలర్ రవి, తదితరులు పాల్గొన్నారు.,.

# ప్రచారంలో దూసుకుపోతున్న తెల్లం వెంకట్రావు

- 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెల్లం
- కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు



**చర్ల,అక్టోబర్ 24:( మనం న్యూస్):** చర్ల మండలం ఆర్ కొత్తగూడెం గ్రామం దానవాయిపేట, సున్నంగుంపు, గ్రామల లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మంగళవారం భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో 100 కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ యావత్తు దేశం తెలంగాణ వైపు చూస్తున్నదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని. సకలజనం మెచ్చిన నేత కేసీఆర్ అని, ఆయన పేరు వింటేనే కాంగ్రెస్, బీజేపీలకు వణుకు పుడుతుందన్నారు. ప్రజలంతా కేసీఆర్ వెన్నంటే ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి విజయం సాధించి కేసీఆర్ చరిత్ర సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ కాకుండా ఏ పార్టీ వచ్చినా.. ఉచిత పథకాలకు ఉప్పు పాతర వేస్తారని, పేదల నోట్లో మట్టి కొడతారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ఎంపీపీ కోదండరామయ్య, ప్రచార కమిటీ కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కొసరాజు రాజా, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, భద్రాచలం మండల ఉపధ్యక్షులు నవాబు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, కుదునూరు ఎంపీటీసీ కుంజా నాగేశ్వరరావు, ఆర్ కొత్తగూడెం మాజీ సర్పంచ్ తుర్రం రవి, పార్టీ సీనియర్ నాయకులు నతని రాము, గోర్ల రాజబాబు, ఏనుటి జనార్ధన్, కుప్పల నిరంజన్, తుర్రం రాజు, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ పంజా రాజు తదితరులు పాల్గొన్నారు

## దసరా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు, ఉత్సవాల్లో పాల్గొన్న స్థానికులు,టపాసులు, కోలాటాలతో ప్రజానీకం,



**పెద్దవంగర, అక్టోబర్ 24, (మనం న్యూస్) :** తెలంగాణలో ప్రజానీకానికి ప్రతిష్టాత్మకమైన పండగ దసరా ఉత్సవాలలో వడ్డెకొత్తపల్లి స్థానిక సర్పంచ్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు పాల్గొన్నారు, సోమవారం జరిగిన దసరా ఉత్సవాలలో మండలంలోని గ్రామ గ్రామంలో ఉన్నటువంటి సర్పంచులు, ఎంపీటీసీలు దసరా ఉత్సవాలలో పాల్గొన్నారు, మండలంలో అన్ని గ్రామాలలో కెల్లా వడ్డెకొత్తపల్లిలో మాత్రం దసరా ఉత్సవాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్వకాలం నుండి అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలను నిర్వహిస్తారు, స్థానిక సర్పంచ్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు, అరుంధతి, శైలారావు కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ ప్రజలతో ఆనవాయితీగా సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచిన దసరా పండుగను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు, పాలపిట్టను చూడటం, జమ్మి చెట్టు పూజ ఎంతో ప్రతిష్టాత్మకమైనదని మా గ్రామంలో పూర్వకాలం నుండి ఎంతో ప్రతిష్టాత్మకంగా దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారని ప్రవీణ్ రావు అన్నారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, నాయకులు ఎర్రగొర్ల రమేష్, చట్టు యాకన్న, మద్దెల స్వామి, ఎల్లయ్య, వెంకన్న, సోమయ్య, కిరణ్ చారి, వీరన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ వాసులకు మెరుగైన వైద్యం అందించాలి

- నూతన హాస్పిటల్ ను ప్రారంభించిన సీఐ బి, రాజగోపాల్



**చర్ల,అక్టోబర్ 24: (మనం న్యూస్):** చర్ల మండల కేంద్రంలోని రఘు థియేటర్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన సాగర్ హాస్పిటల్ ను మంగళవారం సీఐ బి, రాజగోపాల్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో చర్ల మండల కేంద్రంలో సొంతంగా సాగర్ హాస్పిటల్ ను ప్రారంభించటం అభినందనీయం అని 24 గంటలు వైద్య సేవలు అందుబాటులోకి ఉంచి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఏజెన్సీలో గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో సాగర్ మెడికల్ షాప్ యజమాని సత్యనారాయణ ఆధ్వర్యంలో సాగర్ హాస్పిటల్ ను ఏర్పాటు చేయటం జరిగిందని హాస్పిటల్ యజమాని సత్యనారాయణ తెలిపారు. హాస్పిటల్లో ఎంబిబిఎస్ డాక్టర్ శ్రీధర్ వైద్య సేవలు అందిస్తారని ఈ అవకాశాన్ని చర్ల, దుమ్ముగూడెం,వెంకటాపురం మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు

# తొర్రూర్ లో అంబరాన్నంటిన రావణాసుర వధ వేడుకలు

- శక్తి స్థల్ కు భారీగా తరలివచ్చిన జనం
- మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు, అక్టోబర్ 24 (మనం న్యూస్):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు శక్తి స్థలం వద్ద ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రావణాసుర వద వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. తారాజువ్వల వెలుగులు, జబర్దస్త్ కళాకారులప్రదర్శనలు, పాండవ నృత్య అకాడమీ ఆధ్వర్యంలో క్లాసికల్ డాన్స్, శ్రావణ్ ఈవెంట్ బృందం ఆధ్వర్యంలో డ్యాన్సులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీ శాఖరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నాడు సమాజ పరిరక్షణ కోసం శ్రీరాముడు రావణాసురుడిని వధించి లోక కళ్యాణం కోసం పాటు పాడడం జరిగిందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ప్రజలు చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చెడ్డవాళ్లను ఆదరించకుండా మంచి మార్గంలో ప్రయాణించాలని కోరారు. తొర్రూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందు నిలపడం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో తొర్రూరు.. ప్రస్తుతం తోరూర్ పట్టణానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ఎలక్షన్ కోడ్ మూలంగా పనుల నిర్వహణలో కొంత ఆలస్యం జరిగినప్పటికీ ఇంకా పూర్తి కావాల్సిన అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయన్నారు. రాష్ట్రంలోనే తొరూరును మోడల్ మున్సిపల్ గా మార్చడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా మరోసారి తనకు ఆశీర్వాదం అందించాలని పిలుపునిచ్చారు. 20 ఏళ్లుగా నిరంతరాయంగా డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో రావణాసుర వధ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ పండుగ సమయాల్లో మనుషుల మధ్య మరింత అనుబంధాన్ని పెంచే విధంగా సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించే విధంగా వేడుకలను కొనసాగించడం హర్షనియమన్నారు. జబర్దస్త్ కళాకారుడు రాజమౌళి, ప్రముఖ యాంకర్ రాములమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ



కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఉత్సవ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు ధరావత్ రాజేష్ నాయక్, కుర్ర శ్రీనివాస్, బిజ్జాల అనిల్, పొద్దుటూరు గౌరీ శంకర్ ,ధరావత్ జై సింగ్, సంకటాల సోమేశ్వర్ ,జాటోత్ సురేష్, నడిగడ్డ శ్రీనివాస్, సురేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సాయుధ దళ కార్యాలయంలో ఘనంగా దసరా వేడుకలు

**మహబూబాబాద్, అక్టోబర్ 24(మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా సాయుధ ధళా కార్యాలయంలో విజయదశమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు .దసరా ఉత్సవాల్లో భాగంగా శక్తికి రూపమైనటువంటి ఆయుధములకు ఆయుధ కర్మాగారంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కుటుంబ సామెతంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులుకు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపినారు. విజయదశమి ఉత్సవం విజయాలకు ప్రతీకగా అభివర్ణించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. పండగను అందరు ప్రశాంత వాతావరణంలో



నిర్వహించుకోవాలని ముఖ్యంగా నవరాత్రులు పూజలందుకున్న దుర్గ మాత విగ్రహాల నిమజ్జనంను కూడా ప్రశాంత వాతావరణలో నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ సత్యనారాయణ, తొర్రర్ డీఎస్పీ వెంకటేశ్వరా బాబు, డీఎస్పీ మోహన్, ఏఆర్ డీఎస్పీ విజయ్ ప్రతాప్, సీఐలు ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి శోభయాత్ర...

## ...భక్తులను ఆకట్టుకున్న కేరళ వాయిద్యాలు



**గార్ల, అక్టోబర్ 24(మనం న్యూస్):** గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గా దేవి శోభయాత్ర అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.మర్రిగూడెం దుర్గామాత భక్త కమిటీ ఆద్వర్యంలో సోమవారం చివరి రోజు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు అమ్మవారి శోభయాత్ర ప్రారంభమై రాత్రి 8 గంటలకు గార్ల పాకాల ఏటిలో నిమజ్జనం చేశారు. ఈ శోభ యాత్రలో కేరళ నుండి వాయిద్యకారులు పెనుగంచిప్రోలు నుండి డప్పు కళాకారులు పినిరెడ్డి గూడెం నుండి బ్యాండ్ కళాకారులు మర్రిగూడెం కళా నృత్యలు పాల్గొనగా అందులో కేరళ నుంచి వచ్చిన వాయిద్య కారులు ప్రదర్శన భక్తులను ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ శోభ యాత్ర కార్యక్రమంలో వందల మంది భక్తులు 234 మంది అమ్మవారి మాలా ధరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ గార్ల మండల అధ్యక్షుడుగా గోసునాగేష్



**గార్ల, అక్టోబర్ 24 (మనం న్యూస్):** గార్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గోపాలపురం గ్రామానికి చెందిన గోసు నాగేష్ ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుల ఉత్తర్వుల మేరకు గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణా గౌడ్ మాజీ ఎంపీపీ ఎంపీటీసీ వెంకట్ లాల్ జాతీయ శ్రీ శక్తి శంషాధ్ బేగం గార్ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని గోసు నాగేష్ కు అందించారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని విజయ పదములో నడిపించుటకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలని ఏర్పాటు చేసి పార్టీ విజయంలో భాగస్వాములు అవుతానని అన్నారు. తన మీద నమ్మకం ఉంచి తన నియామకానికి సిఫార్సు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రావురి వెంకటరామయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు ఎడ్ల శ్రీరామ్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ వెంకట్ లాల్ , శంశద్ బేగంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీకొండ రాము,రమణ ,నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.